# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి :02 సంచిక :63 శుక్రవారం 28-11-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## మహబూబ్ నగర్ జిల్లా హన్వాడలో రోడ్డు ప్రమాదం





అగ్ని ప్రమాదాన్ని అదుపులోకి తీసుకువచ్చిన ఫైర్ సిబ్బంది... సంఘటన స్థలానికి జిల్లా ఎస్పీ డి. జానకి హుటాహుటిన చేరిక - ఫైర్ సిబ్బందితో సమన్వయంతో పరిస్థితిని నియంత్రించిన పోలీసు బృందం.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి, మహబూబ్ నగర్ జిల్లా :- హన్వాడ మండలం పరిధిలో అర్ధరాత్రి జరిగిన భారీ రోడ్డు ప్రమాదంలో అగ్ని ప్రమాదం సంభవించిన సందర్భంలో జిల్లా ఎస్పీ డి. జానకి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. మహబూబ్ నగర్ నుండి చించోలి వైపు ఐరన్ లోడుతో వెళ్తున్న పెద్ద ట్రైలర్ వాహనం మరియు చించోలి నుంచి మహబూబ్ నగర్ వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొనడం వల్ల ట్యాంకర్‌లో స్పార్క్ వచ్చి భారీ విస్ఫోటనం జరిగింది. ఢీకొన్న ప్రభావంతో ఆయిల్ ట్యాంకర్ పూర్తిగా మంటల్లో ఆవరించగా, ట్యాంకర్ డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో బయటకు రాలేక మృతిచెందినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక పోలీసులు, ఫైర్ సిబ్బంది తక్షణమే చేరుకొని మంటలు మరింత వ్యాపించకుండా చర్యలు ప్రారంభించారు. భారీగా ఎగిసిన మంటలను అదుపులోకి తెచ్చేందుకు ఫైర్ టీమ్ కృషి చేయగా, పోలీసు విభాగం ట్రాఫిక్‌ను పూర్తిగా నియంత్రించి ఎలాంటి ప్రమాదం సంభవించకుండా భద్రతా చర్యలు చేపట్టింది. ప్రజలు భయాందోళనలకు లోనుకాకుండా పరిస్థితిని పూర్తిగా సమర్ధవంతంగా అదుపు చేశారు.జిల్లా ఎస్పీ డి. జానకి సంఘటన స్థలంలో ఫైర్ అధికారులకు, పోలీసు సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, చుట్టుపక్కల ప్రాంతాల్లో అప్రమత్తత చర్యలు చేపట్టేలా దగ్గరుండి చూసుకున్నారు. ప్రమాదం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని రక్షణ చర్యలు వేగవంతం చేయాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పూర్తిస్థాయి భద్రత కల్పించారూ.తీ

## స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష...





జిల్లా ఎస్పీ జానకి...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా :- స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబ్ నగర్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయిని దేవి ని శుక్రవారం రోడ్లు మరియు భావనల అతిథి గృహం నందు జిల్లా ఎస్పీ డి. జానకి మర్యాదపూర్వకంగా కలిసి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యలను వివరించారు.అనంతరం జిల్లా ఎస్పీ డి.జానకి అల్లిపూర్ గ్రామపంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు, భద్రతా బందోబస్తు, పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ సెంటర్ సందర్శనలో మహబూబ్ నగర్ రూరల్ ఎస్సై విజయ్ పాల్గొన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా నిర్వహించేందుకు అవసర మైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కృషి చేద్దాం





క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 27 :-

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బోత్తలపాలెం గ్రామం అంగన్వాడి సెంటర్లు ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ హైస్కూలు, పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పారశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బాల్య వివాహాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు జరగవద్దని బాల్యవివాహాలు చేసుకోవడం చట్టపరంగా నేరము అని బాల బాలికలు ఎదిగే వయసుని వాళ్ళ ఎముకల పట్టుదల పటిష్టంగానే మంచిగా పుట్టే పిల్లలకు కానీ ఇబ్బంది జరగకుండా ఉండేందుకు బాల్య వివాహాల గురించి బాల్యవివాహాల వల్ల చిన్న వయసులో గర్భం దాల్చటం దానివల్ల తల్లి బిడ్డలకు ప్రమాదం. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన మాతృ శిశు మరణాలు పిల్లలు తక్కువ బరువులో పుట్టడం పౌష్టికాహార లోపం రక్తహీనత వంటివి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని 18 ఏళ్ల లోపు పెళ్లి చేసుకున్న బాలబాలికలు గృహినీలు ఎక్కువగా కుటుంబ హింసను ఎదుర్కొంటున్నారని ఎందుకు అనగా వారికి పెద్దవాళ్లతోనే ఉమ్మడిగా ఉండే విలువలు నైతిక విలువలు వాళ్ల వయస్సును బట్టి నిర్ధారించలేక ఉండడం వాళ్ళు చెప్పే మాటలను అర్థం చేసుకోకపోకుండా ఉండడం వలన గృహిణాల్లో విడాకులు ఎక్కువ హింసను ఎదుర్కోవడం జరుగుతుందని18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఎవరైతే వివాహం చేసుకున్న వాళ్ళు అవగాహన లోపం వలన వారికి విడాకులు ఇవ్వడం జరుగుతుందని. దీని ఫలితంగా విడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటాయని అంగన్వాడీ టీచర్లు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి , ప్రగడ శేఖర్, అంగన్వాడి టీచర్లు జానకమ్మ, ప్రేమలత, ఉపాధ్యాయులు శ్రీరామ్ రెడ్డి, రాజు, రామయ్య,పూల సింగ్ ,మాధవి ,ఝాన్సీ పిఈటి నాగయ్య, బాల బాలికలు అధిక అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## రేషన్ కార్డులు రద్దు..



రాష్ట్రంలో చాలా వరకు బోగస్ రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులకు నిత్యం ఫిర్యాదులు అందుతున్నాయి. అంతే కాకుండా.. అర్హత లేని వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తున్నట్లు అధికారుల దృష్టికి వస్తుండటంతో అప్రమత్తం అయ్యారు. బోగస్ రేషన్ కార్డులు వేరేసే పనిలో పడ్డారు. దీనిలో భాగంగానే అక్రమంగా వలస వచ్చిన వారికి కూడా రేషన్ కార్డులు వచ్చాయనే కారణంగా.. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండలంలోని చట్టబద్ధతలేని వలస లంబాడీల ఆహార భద్రత కార్డులను రద్దు చేశారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలో మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన కొందరు లంబాడీలకు అక్రమంగా జారీ అయిన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇతర బోగస్ సర్టిఫికెట్లను రద్దు చేశారు. ఈ రద్దుపై ఆదివాసీ సంక్షేమ పరిషత్ హర్షం వ్యక్తం చేసింది. సుదీర్ఘ పోరాటం, పటిష్టమైన విచారణ తర్వాత తాసిల్దార్ కార్యాలయం తీసుకున్న ఈ చర్యను ఆ ఆదివాసీ సంఘాలు స్వాగతిస్తున్నాయి. గాదిగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో మహారాష్ట్ర నుంచి వచ్చి నివాసముంటున్న వలస లంబాడీలు, స్థానిక ఆదివాసీల రిజర్వేషన్లు, ప్రభుత్వ పథకాలను అక్రమంగా పొందుతున్నారని స్థానిక ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) చాలాకాలంగా ఆందోళన చేస్తోంది. ఈ అంశంపై ఏఎస్పీ గాదిగూడ మండల అధ్యక్షుడు విల్లాస్ నాయకత్వంలో 2014లోనే గాదిగూడ తహసీల్దార్ కార్యాలయంతో పాటు మహారాష్ట్రలోని తహసీల్దార్ కార్యాలయంలో కూడా ఫిర్యాదులు దాఖలు చేశారు. పోలీసులు, రెవెన్యూ శాఖల సమన్వయంతో అధికారులు వలస లంబాడీలకు సంబంధించిన డాక్యుమెంట్లపై లోతైన విచారణ చేపట్టారు. ఇరు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నివసించే కొందరు, రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వ పథకాలను పొందడానికి అక్రమ మార్గాలను అనుసరించినట్లు విచారణలో తేలింది. ముఖ్యంగా ఈ వలసదారులకు సరైన చట్టబద్ధత లేనప్పటికీ.. స్థానిక అధికారుల సహకారంతో వీరు ఆహార భద్రత కార్డులను పొందినట్లు గుర్తించారు.

## మంచి ఆలోచన చేసిన జీహెచ్ఎంసీ..



క్రైమ్ కౌంటర్ న్యూస్ పాలకవీడు నవంబర్ 27 :- సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బోత్తలపాలెం గ్రామం అంగన్వాడి సెంటర్లు ఆధ్వర్యంలో జడ్పీహెచ్‌ఎస్ హైస్కూలు, పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ పారశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బాల్య వివాహాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాలు జరగవద్దని బాల్యవివాహాలు చేసుకోవడం చట్టపరంగా నేరము అని బాల బాలికలు ఎదిగే వయసుని వాళ్ళ ఎముకల పట్టుదల పటిష్టంగానే మంచిగా పుట్టే పిల్లలకు కానీ ఇబ్బంది జరగకుండా ఉండేందుకు బాల్య వివాహాల గురించి బాల్యవివాహాల వల్ల చిన్న వయసులో గర్భం దాల్చటం దానివల్ల తల్లి బిడ్డలకు ప్రమాదం. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన మాతృ శిశు మరణాలు పిల్లలు తక్కువ బరువులో పుట్టడం పౌష్టికాహార లోపం రక్తహీనత వంటివి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని 18 ఏళ్ల లోపు పెళ్లి చేసుకున్న బాలబాలికలు గృహినీలు ఎక్కువగా కుటుంబ హింసను ఎదుర్కొంటున్నారని ఎందుకు అనగా వారికి పెద్దవాళ్లతోనే ఉమ్మడిగా ఉండే విలువలు నైతిక విలువలు వాళ్ల వయస్సును బట్టి నిర్ధారించలేక ఉండడం వాళ్ళు చెప్పే మాటలను అర్థం చేసుకోకపోకుండా ఉండడం వలన గృహిణాల్లో విడాకులు ఎక్కువ హింసను ఎదుర్కోవడం జరుగుతుందని18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ఎవరైతే వివాహం చేసుకున్న వాళ్ళు అవగాహన లోపం వలన వారికి విడాకులు ఇవ్వడం జరుగుతుందని. దీని ఫలితంగా విడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటాయని అంగన్వాడీ టీచర్లు ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి , ప్రగడ శేఖర్, అంగన్వాడి టీచర్లు జానకమ్మ, ప్రేమలత, ఉపాధ్యాయులు శ్రీరామ్ రెడ్డి, రాజు, రామయ్య,పూల సింగ్ ,మాధవి ,ఝాన్సీ పిఈటి నాగయ్య, బాల బాలికలు అధిక అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# హైదరాబాద్‌కు రానున్న మరో గ్లోబల్ దిగ్గజ కంపెనీ..




హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో మరో అంతర్జాతీయ సంస్థ తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను (జీసీసీ) ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. వైమానిక రంగానికి చెందిన ఈ ఫార్చ్యూన్ 500 సంస్థ.. దాదాపు 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయాన్ని నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాథమికంగా 1,000 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఇది జీసీసీ బోయింగ్ లేదా ఎమిరేట్స్ గ్రూప్‌కు చెందినదై ఉండవచ్చని ఐటీ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గత సంవత్సరమే 31 ఫార్చ్యూన్ 500 సంస్థలు హైదరాబాద్‌లో కార్యాలయాలు ప్రారంభించగా.. ఈ కొత్త సంస్థ రాక నగర వృద్ధిని మరింత పెంచనుంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లోని ఐటీ రంగం తన వృద్ధిని మరింత పెంచుకుంటూ పోతోంది. ఇప్పటికే ప్రపంచ సంస్థలకు కేంద్రంగా మారిన ఈ నగరంలోకి మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సంస్థ అడుగుపెట్టడానికి రంగం సిద్ధమైంది. నగరంలోని ప్రముఖ ఐటీ కారిడార్‌లో దాదాపు 4 లక్షల చదరపు అడుగుల (చ.అ.) భారీ విస్తీర్ణంలో ఈ సంస్థ తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను (జీసీసీ) ఏర్పాటు చేసే ప్రక్రియలు వేగవంతమవుతున్నాయి. కొత్తగా రానున్న ఈ జీసీసీ.. వైమానిక రంగానికి చెందిన ప్రముఖ సంస్థదిగా తెలుస్తోంది. ఇది ఫార్చ్యూన్ 500 జాబితాలో ఉన్న అతి పెద్ద అంతర్జాతీయ దిగ్గజాలలో ఒకటి అని సంబంధిత వర్గాలు తెలియజేస్తున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నియామక ప్రక్రియను ప్రస్తుతం మియామిన్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది. ఈ జీసీసీ ఏర్పాటు ద్వారా ప్రాథమికంగా సుమారు 1,000 ఉద్యోగాల భర్తీకి సిద్ధమవుతున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ ఉద్యోగాలకు భారీ ప్యాకేజీలు అందించనున్నట్లు రిక్రూట్‌మెంట్ సంస్థ చెబుతున్నప్పటికీ.. క్లయింట్ పేరును మాత్రం ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఐటీ వర్గాలలో జరుగుతున్న ఊహాగానాల ప్రకారం.. ఈ కొత్త జీసీసీ బోయింగ్ లేదా ఎమిరేట్స్ గ్రూప్‌కు చెందినదై ఉండొచ్చని బలంగా వినిపిస్తోంది. దీనిపై త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఐటీ రంగంలో హైదరాబాద్ వృద్ధి దేశంలోని ఇతర మెట్రో నగరాలను అధిగమించే స్థాయిలో ఉంది. ఈ నగరం ఇప్పుడు గ్లోబల్ కంపెనీలకు అత్యంత కీలకమైన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల కేంద్రంగా మారింది. ఇప్పటికే నగరంలో 75కు పైగా అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తమ జీసీసీలను స్థాపించాయి. కేవలం గత సంవత్సరంలోనే 31 ఫార్చ్యూన్ 500 కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ కార్యాలయాలను ప్రారంభించడం, నగర ప్రతిష్ఠకు నిదర్శనం. తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమ్మిట్‌ల ద్వారా అంతర్జాతీయ సంస్థలను ఆహ్వానించేందుకు కృషి చేస్తోంది. ముఖ్యంగా డిసెంబర్ 8-9 తేదీల్లో హైదరాబాద్‌లో ఒక గ్లోబల్ సమ్మిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. విజన్-2047లో భాగంగా ప్రపంచానికి మార్గదర్శకంగా తెలంగాణను నిలబెట్టాలనే లక్ష్యంతో.. ప్రభుత్వం పరిశోధన, అభివృద్ధి, వైమానిక రంగాలకు సంబంధించిన దిగ్గజ సంస్థల పెట్టుబడులను ఆకర్షిస్తోంది. కొత్తగా రానున్న ఈ వైమానిక రంగ జీసీసీ, హైదరాబాద్‌ను ఏరోస్పేస్, రక్షణ రంగ సాంకేతిక కేంద్రంగా కూడా బలోపేతం చేస్తుందని అంచనా. హైదరాబాద్ ఐటీ రంగంలో కొత్త సంస్థ , వైమానిక రంగ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ జీసీసీ , 4 లక్షల చదరపు అడుగుల జీసీసీ ఏర్పాటు , 1,000 ఉద్యోగాల భర్తీ హైదరాబాద్, ఫార్చ్యూన్ 500 సంస్థ హైదరాబాద్‌లోకి , బోయింగ్ ఎమిరేట్స్ గ్రూప్ జీసీసీ ఊహాగానాలు, అంతర్జాతీయ దిగ్గజ సంస్థల పెట్టుబడులు, మియామిన్ కార్పొరేషన్ రిక్రూట్‌మెంట్, హైదరాబాద్ ఏరోస్పేస్ రక్షణ కేంద్రం, విజన్ 2047 తెలంగాణ.

# WPL ఆరోజు నుంచే షురూ..!




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ వచ్చేసింది. ఈ లీగ్‌కు సంబంధించిన తేదీలను బీసీసీఐ ఖరారు చేసింది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌కు సంబంధించి వేలం జరుగుతున్న గురువారం రోజే.. బీసీసీఐ తేదీలు ఖరారు చేసింది. జనవరి 9 నుంచి ఫిబ్రవరి 5 వరకు లీగ్ జరగనున్నట్లు వెల్లడించింది. టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో ఈసారి కాస్త ముందుగానే లీగ్ నిర్వహించాలని బీసీసీఐ నిర్ణయించింది. రెండు వేదికల్లో లీగ్ మ్యాచ్‌లు జరుగుతాయి. ఓ పక్క మహిళల ప్రీమియర్ లీగ్ 2026కు సంబంధించిన మెగా వేలం జరుగుతుండగానే.. నాలుగో సీజన్‌కు సంబంధించి ముహూర్తం ఖరారైంది. ఢిల్లీ వేదికగా ప్రస్తుతం మెగా వేలం జరుగుతోంది. ఈ వేలం జరుగుతుండగానే.. టోర్నీ ఆరంభ తేదీని బీసీసీఐ వెల్లడించింది. అంతా ఊహించినట్లుగానే జనవరిలోనే లీగ్ ప్రారంభం కానుంది. టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో ఈసారి కాస్త ముందుగానే లీగ్‌కు తెరలేవనుంది. నిజానికి జనవరి 7 నుంచి డబ్ల్యూపీఎల్ 2026 ఎడిషన్ ప్రారంభం అవుతుందని ప్రచారం జరిగింది. కానీ జనవరి 9 నుంచి సీజన్ మొదలవ్వనుందని డబ్ల్యూపీఎల్ ఛైర్మన్ జయేశ్ జార్జ్ వెల్లడించారు. మహిళల ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లోని మ్యాచ్‌లు నాలుగు నగరాల్లో జరిగాయి. ముంబై, బెంగళూరు, లక్నో, వడోదరలో మ్యాచ్‌లు నిర్వహించారు. కానీ ఈసారి మాత్రం రెండు వేదికలనే ఖరారు చేశారు. నవీ ముంబై, వడోదరలోనే అన్ని మ్యాచ్‌లు నిర్వహిస్తామని డబ్ల్యూపీఎల్ ఛైర్మన్ జయేశ్ జార్జ్ తెలిపారు. జనవరి 9న నవీ ముంబైలో టోర్నీ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 5న వడోదరలో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది. త్వరలోనే లీగ్‌కు సంబంధించి పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నారు. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ జరగనుంది. భారత్, శ్రీలంక సంయుక్త వేదికల్లో ఈ టోర్నీ జరుగుతుంది. భారత్‌లోని ఐదు వేదికలు అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబైలో ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. దీంతో టోర్నీకి స్టేడియాలను సిద్ధం చేసేందుకు.. ఈ మైదానాల్లో డబ్ల్యూపీఎల్ మ్యాచ్‌లు షెడ్యూల్ చేయలేదు.

# 'పెద్ది' వెనకున్న కష్టాన్ని చూశారా?




'పెద్ది' సినిమాలోని 'చికిరి చికిరి' పాట సోషల్ మీడియాలో దుమ్ము రేపుతోంది. ఇప్పటికే అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. దేశవిదేశాల్లోనూ ట్రెండ్ అవుతూ సినిమాకి హ్యూజ్ బజ్ తెచ్చిపెట్టింది. ఇందులో రామ్ చరణ్ స్టెప్పులు, జాన్వీ అందాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఏ.ఆర్. రెహమాన్ సంగీతం సమకూర్చిన ఈ పాటని మోహిత్ చౌహాన్ పాడారు. ఈ సాంగ్ కోసం చిత్ర బృందం పడిన కష్టాన్ని చూపించే మేకింగ్ వీడియోని మేకర్స్ రిలీజ్ చేశారు. ఈరోజుల్లో ఎంత పెద్ద సినిమాకైనా బజ్ రావాలంటే ఒక వైరల్ సాంగ్ పడాలి. ఇప్పుడు 'పెద్ది' చిత్రానికి అలాంటి పాటే పడింది. అదే 'చికిరి చికిరి'. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా.. ఎక్కడ విన్నా ఈ పాటే వినిపిస్తోంది. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకూ అందరూ 'చికిరి చికిరి' అంటూ రీల్స్ చేస్తున్నారు. రామ్ చరణ్ మాదిరిగా నోట్లో బీడీ పెట్టుకొని, చేతిలో బ్యాట్ పట్టుకొని స్టెప్పులేస్తున్నారు. యూట్యూబ్ ని షేక్ చేస్తున్న ఈ సాంగ్.. యూట్యూబ్‌లో 100ం మిలియన్ వ్యూస్‌తో రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఈ పాట తీయడానికి టీం అంతా చాలా కష్టపడినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ హీరో హీరోయిన్లుగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' సినిమా తెరకెక్కుతోంది. ఇప్పటికే రిలీజైన ఈ మూవీ ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్ మెగా అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో 'చికిరి చికిరి' పాటని రిలీజ్ చేశారు. అందరిలా లిరికల్ సాంగ్ కాకుండా, డైరెక్ట్ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఇందులో చెర్రీ హుక్ స్టెప్పులు, జాన్వీ అందాలు, సాంగ్ పిక్చరైజేషన్, విజువల్స్.. అన్నీ ఆకట్టుకున్నాయి. వంద మిలియన్లకు పైగా వ్యూస్ రాబట్టిన సందర్భంగా తాజాగా సాంగ్ మేకింగ్ వీడియోని సోషల్ మీడియాలో వదిలారు. 'చికిరి చికిరి' మ్యాజికల్ వైబ్ కోసం 45 నిమిషాల పాటు ట్రెక్కింగ్ చేసినట్లు చిత్ర బృందం తెలిపింది. నాలుగున్నర నిమిషాల పాట కోసం 'పెద్ది' టీమ్ పడిన కష్టాన్ని ఈ వీడియోలో చూపించారు. రామ్ చరణ్ తో పాటుగా టీమంతా కలిసి తాళ్లు పట్టుకొని ఎత్తైన కొండలు ఎక్కి, ఎంతో శ్రమించి షూటింగ్ చేసినట్లు తెలుస్తోంది. సెట్స్‌లో చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు ఎంత సరదాగా ఉంటారనేది ఈ మేకింగ్ వీడియోలో మనం చూడొచ్చు. "హే బుచ్చిబాబు నేను వస్తున్నా ఆగు.. జాగ్రత్త, అసలే అందరూ నిన్ను తలా తలా అని పిలుస్తారు.. తల జారుతుంది జాగ్రత్త" అంటూ బుచ్చిని చెర్రీ ఆట పట్టిస్తూ కనిపించారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. 'చికిరి చికిరి' పాటకి ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఈ సాంగ్ 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి యూట్యూబ్‌లో 100 మిలియన్ల వ్యూస్ రాబట్టింది. సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా ఈ పాటని రీక్రియేట్ చేశారు. కేవలం ఇండియాలోనే కాదు.. జపాన్, చైనా, నైజీరియా వంటి విదేశాల్లోనూ ఈ సాంగ్ ట్రెండ్ అయింది. ఇది 'పెద్ది' సినిమాకి కావాల్సినంత బజ్ తీసుకొచ్చిపెట్టింది.

# వైభవంగా సింగర్ రాహుల్ సిప్లిగంజ్ వివాహం..



ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ బ్యాచిలర్ లైఫ్ కి గుడ్ బై చెప్పేశాడు. నవంబర్ 27న పెళ్లి చేసుకున్నాడు. తన ప్రేయసి హరిణ్యారెడ్డి మెడలో మూడుముళ్లు వేసి కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ వివాహ వేడుకకి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాహుల్ సిప్లిగంజ్ పెళ్లి ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పాపులర్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఓ ఇంటివాడయ్యారు. ఈరోజు (నవంబర్ 27) తెల్లవారుజామున తన ప్రేయసి హరిణ్య రెడ్డి మెడలో మూడుముళ్లు వేసి వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. హైదరాబాద్‌లో ఎంతో వైభవంగా వీరి పెళ్లి జరిగింది. పలువు-రు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గత కొన్నేళ్లుగా రాహుల్ సిప్లిగంజ్ - హరిణ్య రెడ్డి జంట.. పెద్దలను ఒప్పించి ఆగస్టు 17న ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఇప్పుడు పెళ్లి చేసుకొని కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. రాహుల్ - హరిణ్య వెడ్డింగ్ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినీ అభిమానులు ఈ కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్ని రోజుల క్రితం రాహుల్ హల్దీ వేడుకలు, సంగీత్ కు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. సంగీత్ వేడుకలో హరిణ్య రెడ్డికి రాహుల్ సిప్లిగంజ్ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. సంగీత్ కోసం టీమ్ ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను ఆహ్వానించారు. చాహల్ ఈ వేడుకకు వచ్చి చాహల్ రాహుల్ - హరిణ్యలతో కలిసి సందడి చేశారు. ఇది తనకు పెద్ద సర్‌ప్రైజ్ అంటూ చాహల్‌తో దిగిన ఫొటోను హరిణ్య ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. రాహుల్ సిప్లిగంజ్ పక్కా తెలంగాణ తెలంగాణ అబ్బాయి కాగా.. హరిణ్య రెడ్డి ఆంధ్రా అమ్మాయి. ఆమె తెదేపా నేత, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. హైదరాబాద్ యూసుఫ్ గూడ సెయింట్ మేరీస్‌లో కాలేజ్‌లో చదువుకుంది. రాహుల్ మ్యూజిక్ వీడియో సాంగ్స్‌కి హరిణ్యా నిర్మాతగానూ వ్యవహరించింది. గత ఆరేళ్లుగా రాహుల్, హరిణ్యా మధ్య ప్రేమాయణం సాగుతున్నట్టు వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీలో పుట్టి పెరిగిన రాహుల్ సిప్లిగంజ్.. తన ఎనర్జిటిక్ వాయిస్‌తో ఇటు తెలంగాణ ఫోక్ సాంగ్స్, మాస్ సాంగ్స్‌తో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. 'మగజాతి', 'మంగమ్మ', 'ఎందుకే', 'ఈ మాయలో', 'మైసమ్మ', 'మాక్కికిర్కిరి', 'పూర్ బాయ్', 'దూరమే', 'గల్లీ కా గణేష్', 'దావత్', 'హే పిల్లా', 'నీ అయ్య నా మామా' లాంటి మ్యూజిక్ వీడియోలు యూత్ ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అతను పాడిన 'కాలేజ్ బుల్లోడా', 'వాస్తు బాగుందే', 'రంగా రంగా రంగస్థలానా', 'బొమ్మాలే ఉన్నదిరా పోరీ', 'భలే భలే బంజారా' లాంటి సినిమా పాటలు విశేషంగా అలరించారు. ర్ ర్ ర్ సినిమాలోని 'నాటు నాటు' పాటతో ఏకంగా ఆస్కార్ వేదిక వరకూ వెళ్లొచ్చాడు. 'రామ చక్కని సీత', 'ప్రెజర్ కుక్కర్' వంటి చిత్రాల్లో క్యామియో అప్పీయరెన్స్ ఇచ్చిన రాహుల్..

# తొలిసారి నోరు విప్పిన మంచు లక్ష్మి..



మంచు లక్ష్మి హోస్టింగ్ చేస్తే హేళన.. ఆమె మాట్లాడితే హేళన.. ఆమె నటిస్తే హేళన.. ఆమె బయట కనిపిస్తే హేళన. ఆమె మాట్లాడింది మంచా? చెడా అన్నది నెవ్వర్. విమర్శ చేశామా? ట్రోలింగ్ చేశామా అన్నదే ముఖ్యం. ఆమె ఘోరాలు చేయలేదు.. పాపాలు చేయలేదు.. మోసాలూ చేయలేదు. తనకి నచ్చిన మెచ్చిన వచ్చిన పద్ధతిలో ఎంటర్ టైన్ చేయాలనుకోవడమే ఆమె చేసిన పాపం. అయితే పైకి నవ్వుతూ.. నెట్టింట ట్రోలింగ్ బారిన పడిన మంచు లక్ష్మి.. నిజ జీవితంలో ఎంత నలిగిపోయిందో కళ్లకి కట్టింది. సక్సెస్ మహా అయితే ఏముందబ్బా.. చుట్టూ భుజం తట్టేవళ్లూ, పొగడ్తలు, ప్రశంసలు ఇంతే కదా. ఒక్కసారి ఓడిపోయి చూడు.. జీవితం అంటే ఏంటో తెలుస్తోంది. ఓటమి అనే మూడు అక్షరాల్లో జీవిత పాఠం ఉంటుంది. చెడ్డా వాడు పడతాడేమో కానీ.. పడ్డా వాడు ఎప్పటికీ చెడడు. గెలుపు నిలబెడితే.. ఓటమి పడినిలబడటాన్ని నేర్పుతుంది. నిన్ను నిన్నుగా నిలబెట్టి నడక, నడత నేర్పుతుంది. గెలుపు రుచి ఎరిగిన వాడుంటాడేమో కానీ.. ఓటమి తాకిడి లేనివాడంటూ ఉండడు. అందుకే ఈ గెలుపు- ఓటమికి చిన్నా పెద్దా, పేద ధనిక ఉండదు. ఎవరి స్థాయికి వాళ్లు ఈ రెండింటి నడుమ నలిగిపోవాల్సింది.. ఓడి గెలవాల్సిందే. గెలిచి ఓడాల్సిందే. అలా ఓటమి అనేది ఎంత కిక్ ఇస్తుందో చెప్తూ ఎమోషనల్ అయ్యింది మంచు లక్ష్మి . సాధారణంగా మంచు లక్ష్మి ఏదైనా మాట్లాడిందంటే.. ఆమె ఏమి మాట్లాడింది? అని చూసే వాళ్లకంటే కూడా.. హేళన నవ్వేవాళ్లు.. ట్రోలింగ్ చేసేవాళ్లే ఎక్కువ. ఎవరు ఎలా పోయినా కూడా.. తండ్రికి తగ్గ తనయగా తన రూటే సెపరేటు అని తన నచ్చిన వాళ్లు ఎన్నైనా వాగుకోనియ్.. ఎంతైనా ట్రోల్ చేసుకోనియ్. ఆమె మాత్రం తనకి నచ్చిన పంథాలోనే వెళ్తోంది. స్టార్ హీరో కొడుకులు హీరోలు అవుతుంటారు. కానీ వాళ్ల ఫ్యామిలీల నుంచి హీరోయిన్లు ఎందుకు రారు? నందమూరి ఫ్యామిలీ, మెగా ఫ్యామిలీ, ఘట్టమనేని ఫ్యామిలీ, అక్కినేని ఫ్యామిలీ ఇలా చాలా ఫ్యామిలీలు ఉన్నాయి. ఒక్కో ఫ్యామిలీ నుంచి డజన్ల కొద్దీ హీరోలు వస్తూనే ఉంటారు. బట్.. ఒక్కరంటే ఒక్క హీరోయిన్ ఇప్పటి వరకూ ఎందుకు రాలేదు. వచ్చినా.. మెగా డాటర్ నిహారికలా ఎందుకు అక్కడే ఆగిపోయారు అంటే.. టాలెంట్, గీలెంట్, పెర్ఫామెన్స్ ఇలా సొల్లు కారణాలు చాలానే చెప్తుంటారు. అసలు వాస్తవంలోకి వెళ్తే.. 'నేను ఆ రోల్ చేస్తే కానీ.. మా నాన్న ఫ్యాన్స్ ఊరుకోరు.. మా అన్నయ్య ఫ్యాన్స్ ఊరుకోరు.. మా తమ్ముడి ఫ్యాన్స్ ఊరుకోరు. పలానా హీరో పక్కన చేస్తే మా కులం వాళ్లు చూడరు. ఎక్స్ పోజింగ్ చేయలా? అమ్మో మా ఫ్యామిలీ ఫ్యాన్స్ ఊరుకోరు. ఇంట్లో నుంచి అడుగు తీసి అడుగు బయటకు పెట్టాలంటే.. తన గురించి కాకుండా.. తను చుట్టూ ఉన్న వాళ్ల గురించే ఆలోచించాలి ఏ లేడీ స్టార్ కిడ్ అయినా సరే. అలాంటి పరిస్థితిని కళ్లకి కట్టింది మంచు లక్ష్మి. తాజా ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడిన ఒక్కో మాట మనసుకి హత్తుకునే విధంగా ఉంది. గెలుపు ఓటముల గురించి.. స్టార్ కిడ్ జీవితం గురించి.. రాజీ పడాల్సిన పరిస్థితి గురించి.. తన జీవితంలో చేసిన తప్పుల గురించి..

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com